విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలి: వామపక్షాలు

విశాలాంధ్ర-నందిగామ: పట్టణంలో సీపీఐ, సీపీఎం సమావేశం బుధవారం జరిగింది. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, క్షణమూలు సైదులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఇది అన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషకు చిచ్చు రాజేస్తున్నది. మరోవైపు అదాని అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచుపెడుతున్నది. నాడు అనేకమంది త్యాగధనులు బ్రిటిష్ వలస పాలన ఎదిరించి తరిమి కొట్టి మనకి స్వాతంత్రం తెచ్చారు అదే స్వాతంత్రం విను ప్రమాదంలో పడింది దాన్ని కాపాడుకోవడానికి ఆనాటి జాతి ఉద్యమ స్ఫూర్తితో మళ్లీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు మనందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పనులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని వదరేవుల్ని ఆఖరికి మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాధాతత్వం చేస్తుంది. మోదీ అండదండలతో అదాని ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టాడో హిడెన్ బర్గ్ నివేదిక బట్టబయలు చేసిందన్నారు. దేశంలోని అడవులను భూములను విద్యుత్ ప్రాజెక్టులను గనులను కార్పొరేట్లకు కట్టబెడుతూ పేదలకు సామాన్య ప్రజలకు అండగా ఉండటం పోయి వారి మీదే ఈ ప్రభుత్వం భారాలను మోపుతున్నది. గ్యాస్ కరెంట్ బిల్లులు పెట్రోల్ డీజిల్ ధరలు కొండెక్కాయి పేదలకు విద్యా వైద్యం అందనంత ఖరీదైపోయి కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయాయి. గ్రామీణ పేదలకు ప్రాణదారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోదీ ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. దళిత గిరిజన ప్రజలు సంక్షేమానికి సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారు. 75 సంవత్సరాల క్రితం అంబేద్కర్ గాంధీ వంటి వంటి మహా నాయకుల నేతృత్వంలో మన రూపొందించుకున్న రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశ ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వ్యవసాయంలో స్వయం సమృద్ధి సాధించారు. ఇప్పుడు మోదీ దానిని నాశనం చేసి గిట్టుబాటు ధర కల్పించకుండా రైతుల్ని దివాలా తీస్తున్నారు అన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా పోలవరం నిధులు రాజధాని నిర్మాణం రైల్వే జోన్ రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ పార్లమెంటు సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు వీటిలో ఏ ఒక్కదాన్ని అమలు చేయకపోగా రాష్ట్రానికి ఆయు పట్టు లాంటి విశాఖ హక్కును అదా నీకు జిందాల్కో కట్టబెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నోరెత్తకుండా ఉద్యమాల మీద అణిచివేతలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూడా ఒక మాట అనకుండా వ్యవహరిస్తోంది అన్నారు. దేశంలో రాష్ట్రంలో అనుముకుంటున్న చీకట్ల నుండి బయటపడడానికి ప్రజానీకమే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలి. అటువంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఐ ఎం ముందుకొస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దేశ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడుకోవాలని భావించే ప్రతి ఒక్కరితోనూ కలిసి ఉద్యమించాలని భావిస్తున్నాయన్నారు. ఈనెల 14 నుండి 30 వరకు ఊరూరా జరిగే పాదయాత్రలను ప్రచార సభలను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మనం నారాయణరావు పొల్లేటి నాగభూషణం షేక్ ఖాసిం కట్టా చామంతి వేముల వీరయ్య గోపాల్ మన్నె హనుమంతరావు బలుసు పాటి రాంబాబు షేక్ మౌలాలి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

రెండో విడత ఈబీసీ నేస్తం విడుదల

విశాలాంధ్ర-మచిలీపట్నం: వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పథకం కింద 11,748 మంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా రూ.17.62 కోట్లు పంపిణీ చేశారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్లో నిర్వహించిన వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం రెండో విడత ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 4.39 లక్షల మంది లబ్దిదారులకు 658.60 కోట్ల రూ.లు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం కృష్ణా జిల్లాలో 11,748 మందికి ఒకొక్కరికి 15 వేల రూ.ల చొప్పున మొత్తం రూ. 17.62 కోట్ల రూపాయలు మంజూరు చేసి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్ డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా బిసి సంక్షేమాధికారి ఎ. శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఫణి దూర్జటి తదితరులు పాల్గొన్నారు.

కొమ్మారెడ్డిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-బంటుమిల్లి: చిన్నారులను ఇష్టంతో విద్యను అభ్యసించేటట్లు చూడవలసిన బాధ్యత అటు తల్లిదండ్రులు, ఇటు అధ్యాపకులపై ఉందని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూలు డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. బుధవారం స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు. యూకేజీ పూర్తి చేసుకుని 1వ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పాస్ సర్టిఫికెట్స్, మెమెంటోలతో సత్కరించరించి 1వ తరగతిలోకి ఆహ్వానించారు. ఈ విద్యాసంవత్సరం జూలై నుంచి ఇప్పటివరకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి స్టార్స్ బహుకరించారు. 174మంది యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శోభ, హెచ్ఎం ఎన్ శ్రీనివాసరావు, పి వెంకటలక్ష్మి, బీ యుగంధర్, సురేష్, కె శ్రీనివాస రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఘనంగా జరపాలి

విశాలాంధ్ర-గుడివాడ: స్థానిక అంబేద్కర్ భవన్‌లో జిల్లా ఆదిమాంధ్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పొంగులేటి మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకుని కార్యాక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఉదయం 10గం॥లకు అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్ళు అర్పించి, సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4గం॥లకు స్థానిక బాపూజీనగర్ నుంచి కోతిబొమ్మ సెంటర్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. దళిత నాయకులు బొడ్డు విల్సన్‌బాబు, కారే జోసఫ్, బేజం సువర్ణబాబు, మెండ కిరణ్‌కుమార్, తాళ్ళూరి డాల్ఫిన్, దోనే కోటిబాబు, కోటే చిన్నా, నీరుడు సురేష్, గంటా రమేష్‌మనోహర్, కర్రె వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-గుడివాడ: వైసీపీ నాయకుడు పెద్దఎరికిపాడు ఇన్‌చార్జి రేమల్లి నీలాకాంత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 25 వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, గృహ సారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఫొటోలు అందజేయడం అభినందనీయం

విశాలాంధ్ర-గుడివాడ: దేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన అంబేద్కర్, మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్‌ల ఫొటోలను ఎస్‌పిఎస్ పాఠశాల అందించిన గుడివాడ సుమిత్రకుమార్ అభినందనీయుడని మున్సిపల్ కమిష నర్ మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానికి ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ ఫోటోలను విద్యాకమిటి చైర్మన్ గుడివాడ సుమిత్రకుమార్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు, పిఇటి మడకా ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-బంటుమిల్లి: వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు గ్రామాలలోని ప్రజలకు వైద్య సదుపాయలు అందించుటకు ముందుండాలని కృష్ణాజిల్లా వైద్యధికారి డాక్టరు గీతాబాయ్ అన్నారు. బంటుమిల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డాక్టర్ గీతాబాయ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సిబ్బంది పనితీరుని అడిగితెలుసుకున్నారు. అలాగే నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ గురించి స్థానిక వైద్యాధికారులు వీఆర్ పవన్‌కుమార్, సీహెచ్ సౌందర్యాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది పనితీరును మరింత మెరుగు పరుచుకునేందుకు తగు సూచనలు చేశారు.

వలంటీర్లకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో గల 16 వాలంటీర్ల పోస్టులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 30 మంది దరఖాస్తుదారులు హాజరైనారు. వీటిని ఈ ఓ పి ఆర్ డి వీర్ల సీతారామరాజు నిర్వహించగా ఎంపీపీ కొండేటి ఇందిర కొద్దిసేపు పరిశీలించారు. చినముత్తేవిలో రెండుకు పదిమంది, పెదసనగలులో రెండుకు ఆరుగురు, నిడుమోలులో నాలుగుకు ఏడుగురు, పెదముత్తేవి, భట్ల పెనుమర్రులలో గల ఒక్కొక్క పోస్టుకుఒక్కొక్కరు చొప్పున, కాజ-2లోగల రెండు ఖాళీలకు ఒకే అప్లికేషన్, భట్లపెనుమర్రు ఒక ఖాళీకి ఒకరు, మంత్రిపాలెం లో ముగ్గురికి నలుగురు అప్లికేషన్ దాఖలు చేసుకున్నారు. ఇంటర్వ్యూ నిర్వహించే అధికారి వీర్ల సీతారామరాజుకు జూనియర్ అసిస్టెంట్ గౌతమ కృష్ణ సహకరించారు.

గంజాయి ముఠాపై పోలీసుల మెరుపుదాడి

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలో గంజాయి విక్రయించే ముఠా ఐదుగురు వ్యక్తితో పాటు ముగ్గురు గంజాయి సేవించే వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కృష్ణాజిల్లా ఎస్పీపి. జాషువా వద్దకు తరలించినట్లు బుధవారం కూచిపూడి ఎస్సై డి సందీప్ తెలిపారు. జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ఎన్ సత్యానందం ఆధ్వర్యంలో పామర్రు సీఐ ఎన్ వెంకట్ నారాయణ సారథ్యంలో గంజాయి విక్రయిదారులపై గత కొంతకాలంగా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ దశలో వారిని కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో అయ్యంకి అడ్డరోడ్డు వద్ద పట్టుకొని అదుపులోకి తీసుకున్నామని, వీరితోపాటు గంజాయి సేవిస్తున్న మరొక ముగ్గురిని కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. అయితే గంజాయి సేవించే యువకులకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు వారి ముగ్గురినిడి -అడిక్షన్ సెంటర్కు తరలిస్తామన్నారు. గంజాయి విక్రయతదారుల నుంచి దాదాపు 8 కిలోల గజ్జయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఎస్పీ కూచిపూడి ఎస్సై డి సందీప్ ను, పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

కూచిపూడిలో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి పంచాయతీ పరిధి లోని పలువురు వాలం టీర్లు తమకు సంబంధించిన గృహ సారధులుతో కలిసి బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించినస్టిక్కర్లను గోడలపై తలుపులపై అతి కించి, కరపత్రాలను పంపిణీ చేశారు. దీనిలో భాగంగానే రెండవ వార్డ్ లోని నాట్యాచార్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాంకు డాక్టర్ శ్రీని వాస్ పర్యవేక్షణలో గృహ సారధి సంవత్సరంలో వాలంటీర్ నాని అందజేశారు.

చంద్రబాబు పర్యటనకు తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా పర్యటన కు సంఘీభావంగా మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బుధవారం స్వాగతించడానికి వెళ్లారు. భారీగా తరలి వెళ్లినర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనంద్, తాతినేని చిన్న పూర్ణ చంద్రావు, మండవ కోటేశ్వరరావు తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెడనలో భారీ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇది ఏమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి పెడన నియోజవర్గం గూడూరు సెంటర్లో ఘన స్వాగతం పలక టానికి రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, 200 మంది బైకులతో తీన్మార్ డప్పులతో కోలాహలంగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెడన పట్టణంలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-కోడూరు: మండల పరిధిలోని హంసలదీవి సాగర సంగమం వద్ద శనివారం రాత్రి గల్లంతు అయిన పెనమలూరుకు చెందిన హర్షవర్దన్ (20)మృతదేహం సోమవారం ఉదయం సముద్రం వద్ద పోలీసులు గుర్తించారు.గత రెండు రోజులుగా కోడూరు పోలీసువారు,పాలకాయతిప్ప మెరైన్ పోలీసు వారు, సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం మృతదేహం లభించటంతో పోస్టుమార్టర్ నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పంపి అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలియచేసార్ను.

స్టాక్ పాయింట్ తనిఖీ

విశాలాంధ్ర-పెడన: వచ్చే విద్యా సంవత్సరం అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలోని 1-10 తరగతుల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ నేపథ్యంలో పెడన మండల విద్యాశాఖాధికారి కార్యాలయములో ఉన్న స్టాక్ పాయింట్ ను వి. ఎన్.మస్తానయ్య తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి కమిటీ టీమ్ సభ్యులైన ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మిస్ కోఆర్డినేటర్, సి ఆర్ పి లు, ఐ ఇ ఆర్ పి లు, పార్ట్ టైమ్ ఇన్స్టక్టర్ లు జేవీకే 4 రిసీవ్ చేసుకోవడం మరియు డిస్ట్రిబ్యూషన్ చేయడంలో కీలక పాత్రపోషించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా క్వాలిటీ కంట్రోల్ టీమ్ లో మండల ఇంజనీరు మరియు ఏ.పి యం .లు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష , కృష్ణ సీఎంఓ జి . గోపాల రావు, ఎం ఈ ఓ బి . మెటిల్డా రాణి పాల్గొన్నారు.

నారాయణరావునగర్ కాలనీలో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లి నారాయణరావునగర్ కాలనీలో గ్రామ పంచాయతీ నిధులతో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. బుధవారం కాలనీలోని జీఎస్బీ రోడ్డు నిర్మాణపు పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కాలనీలో సుమారు 75 రహదారులను అభివృద్ధి చేయనున్నామనీ, ఇప్పటికే కొన్ని రహదారుల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు జరుగుతుండగా, సుమారు 50 రహదారుల నిర్మాణానికి తీర్మానం చేసి అంచనాలకు పంపినట్లు తెలిపారు. అంచనాలు పూర్తయి.. సాంకేతిక అనుమతులు వచ్చిన తర్వాత ఆ రహదారుల పనులు సైతం ప్రారంభం అవుతాయన్నారు. చల్లపల్లి మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో కాలనీలో 124 మీటర్ల మేర 'నిర్మిస్తున్న రహదారి పనులు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఇన్చార్జీ ఎంపీడీవో అరుణ కుమారి, ఈవో ఆర్డీ అశోక్, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, ఎంపీటీసీ షాహెదున్నీసా బేగం, కోఆప్షన్ సభ్యుడు షేక్ నబీఘోరి పనులను పర్యవేక్షించారు.

చల్లపల్లి నుంచీ భారీగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-చల్లపల్లి: మచిలీపట్నంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో పాల్గొనేందుకు చల్లపల్లి నుంచీ టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బుధవారం సాయత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్కు చేరుకోగా, ఆయనతో కలిసి పార్టీశ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. బస్సు, ఇన్నోవాలు, కార్లు, టాటా మ్యాజిక్లు సుమారు 60 వాహనాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు, ద్విచక్ర వాహనాల్లో యువత సందడి చేస్తూ బందరుకు వెళ్లారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులుమోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, పార్టీ నేతలు మోర్ల ప్రసాద్, బోలెం నాగమణి, అడుసుమిల్లి నాగమధు, షేక్ నబీఘోరి, షేక్ సిలార్, మోర్ల శివ, పరిశె మౌళి, తాతా ప్రదీప్, కోట పద్మావతి, కనకదుర్గ, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, పార్టీనేతలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చినపాండ్రాక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-కృత్తివెన్ను: చినపాండ్రాక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గీతాబాయి బుధవారం పరిశీలించారు. ఆరోగ్యకేంద్రంలో రికార్డులను తనిఖిచేసారు. మందులు స్టాక్‌రిజిష్టర్‌లను పరిశీలించారు. రోగుల బెడ్‌లను శుభ్రంగా ఉంచాలని ప్రతిరోజూ ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న అన్ని పరీక్షలను రోగులకు అందించాలని సిబ్బందిని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు షేక్ ఇమ్రాన్, లావణ్యతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులుకు జరిమానా

విశాలాంధ్ర-కృత్తివెన్ను: మండలంలోని విద్యుత్ వినియోగదారులపై దాడులు నిర్వహించి 7 లక్షల 35 వేల రూపాయల జరిమానాలు విధించినట్లు ఎఇ కందుల వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజిలెన్స్ అధికారులు 32 బృందాలుగా విడిపోయి మండలంలోని గృహ వినియోగదారులను, ఆక్వాసాగు వినియోగదారుల మీటర్లను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 1528 గృహ సర్వీసులను, 23 వాణిజ్య సర్వీసులతో పాటు 65 ఆక్వా సర్వీసులను తనిఖీలు చేసారు. ఈ తనిఖీలలో ఆదనపు లోడులకు సంబంధించి 210 కిలో వాట్లకు గాను 6 లక్షల 68 వేల 586 రూపాయల మేరకు జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్ఇ ఆల్ఫాన్స్, ఇఇ లు వెంకటేశ్వర్లు, ఎం భాస్కరరావుతో పాటు పెడన, పామర్రు, మచిలీపట్నం, సబ్‌డివిజన్ డిఇఇలు, ఎఇలు, ఎల్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్‌లో నల్లారికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-గన్నవరం: హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న మాజీ సీఎం, బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరిక అనంతరం తొలిసారి విజయవాడ వచ్చారు. ఆయనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జీ.వి.యల్ నరసింహారావు, విష్ణువర్ధన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుంచి కార్లు ర్యాలీతో విజయవాడ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

మళ్లీ సీఎంగా జగనే

విశాలాంధ్ర-చల్లపల్లి: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ఈ రాష్ట్రానికి మళ్ళీ కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ రైతు విభాగం రీజినల్ కోఆర్డినేటర్ కడవకల్లు నరసింహారావు పేర్కొన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఆయన తనయుడు సింహాద్రి వికాస్ బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కాలనీలో 1,271 ఇళ్లకు వెళ్ళి సంక్షేమ పథకాల ప్రయోజనాలు వివరించారు. నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ టెండర్లు ఖరారై నిర్మాణం ప్రారంభం కానున్న కోడూరు - అవనిగడ్డ రోడ్డు కోసం జనసేన నేతలు నిరాహార దీక్షలు చేయాల్సిన అవసరం లేదని, మరుగున పడిన సమస్యలు ఏమైనా ఉంటే అవి బయటకు తీస్తే వాటి పరిష్కారం కూడా చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఘంటసాల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీ, వైసీపీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, సజ్జా బలరాం, అబ్దుల్ కమాల్, నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు మట్టా ప్రకాష్, వెనిగళ్ల జగదీష్, తమ్ము మనోజ్, కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, మద్దాల వీరాస్వామి, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగసీతారామరావు (ఫణి), ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ అర్షద్, ఎంపీడీఓ అరుణ కుమారి, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, హౌసింగ్ ఏఈ అరుణకుమారి, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, పంచాయతీ ఈఓ పడమట సుకుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్ కలతోటి సుధాకర్, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బుక్ కీపర్లు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పోరాట యోధుడు పైలాకు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: శ్రీకాకుళ పోరాటయోధుడు పైలా వాసుదేవరావు 13వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర్ కార్యదర్శి ఎం. రామకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీనగర్ ఇఫ్టూ కార్యాలయంలో బుధవారం జరిగిన సంతాప కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పైలా వాసుదేవరావు నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం చివరి వరకు అజ్ఞాతంలో జీవించి నిస్వార్థంగా ప్రజల కొరకు పోరాడిన యోధుడు అన్నారు. ఆయన ఆచరణ, సిద్ధాంత పటిమ నేటి కమ్యూనిస్టు నాయకులకు ఆదర్శం కావాలని పిలుపు నిచ్చారు. వ్యక్తిస్వామ్యం, స్వార్థ ప్రయోజనాలకు గురికాకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే ప్రజలు మన వైపు ఉంటారని నమ్మిన వ్యక్తి పైలా వాసుదేవరావు అన్నారు. ఆయన మరణించి 13 సంవత్సరాలైనా తెలుగు రాష్ట్రాల్లో, విప్లవోద్యమ శ్రేణులకు ఆయన ఉద్యమ స్ఫూర్తి ఆదర్శంగా నిలబడుతుందని అన్నారు. పైలా స్ఫూర్తితో ప్రజాఉద్యమాల్ని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి. రమణ, ఎల్. రమాదేవి, ఎస్. శ్రీను, ఉమాపతి, ఆర్.రవీంద్ర , కనకరావు తదితరులు పాల్గొన్నారు.

కంటీ పరీక్ష తరువాత నిర్ధారణ, నివారణ కీలకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నలభై ఏళ్లు దాటిన తరువాత కంటీ పరీక్షలు, నిర్ధారణ, నివారణలు కీలకమని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ ఎం.దీప్తి అన్నారు. తగ్గుతున్న కంటిచూపు ((ప్రెస్బయోపియా). అదనంగా, పొడిబారిన కళ్ళు, శుక్లం, గ్లకోమా, మధుమేహ రెటినోపతి, వయో-సంబంధిత మాక్యులర్ క్షీణత వంటి కొన్ని కంటి వ్యాధులు వృద్ధాప్యంలో సర్వసాధారణమన్నారు. . దృష్టి హాని, పార్శ్వదృష్టి హాని, దృష్టిలో హెచ్చుతగ్గులు, ఫ్లోటర్లు లేదా మెరుపులు లేదా వక్రంగా చిత్రాలను చూడటం ఈ కంటి వ్యాధుల కొన్ని సాధారణ లక్షణాలు. మధుమేహం, అధిక రక్తపోటు మొదలైన కొన్ని కంటి సమస్యలు వయస్సు, జీవనశైలి సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించినవి, స్త్రీలకు మెనోపాజ్ సమయంలో హార్మోనులలో మార్పులు కూడా కంటి సమస్యలను ప్రేరేపించవచ్చున్నారు.

నేడు సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం 13వ తేది గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు విజయవాడ దాసరి భవనం నందు జరుగుతుందని పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని పాదచారులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం సంతృప్తికరంగా ఉందని డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ అభిప్రాయపడ్డారు. బుధవారం డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుర్గా పురం శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ చేశారు,దాతలు ముందుకు వస్తే వారు కోరిన రోజున వారి పేరు మీదుగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తామని సొసైటీ కార్యదర్శి కొండాయ గుంట రాము తెలిపారు,ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు గుర్రం ఏడు కొండలు, మండా రాము, వీరంకి గోకర్నేశ్వరారావు,కొండా ఏసు బాబు, కోలా నాగరాజు,కోటేశ్వరరావు సహకరించారు. ఈ సందర్భముగా దాత డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ ను సొసైటీ సభ్యులు అభినందించారు.

మేలో రాష్ట్ర వడ్రంగి అసోసియేషన్‌కు ఎన్నికలు

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో మొదటి గుర్తింపు పొందిన వడ్రంగి ట్రేడ్ యునియన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కార్పెంటర్స్ (వడ్రంగి) అసోసియేషన్‌కు ఈ సంవత్సరం మే నెలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎలక్షన్ నిర్వహణ కమిటీ నాయకులు శ్రీపల్లి సిద్ధార్థ,కంసల భాస్కర చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్‌లో పోటీచేసే అభ్యర్దులు రూ.2000/- ఎలక్షన్ ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఓటు వేసే సభ్యులు రాష్ట్ర కమిటీ గుర్తింపు కార్డు ఉంటే 10/- రూపాయలు చెల్లించి రశీదు పొంది ఓటు వేయాలని గుర్తింపు కార్డు లేని వారు ఇద్దరు వడ్రంగి వృత్తి దారుల సిఫార్సుతో 50/- రూపాయలు చెల్లించి ఓటు వేయవచ్చని తెలిపారు. ఈ ఎన్నికలు విజయవాడలో నిర్వహించటం జరుగుతుందని, ఎలక్షన్ నిర్వహణ కమిటీలో జిల్లాల వారీగా కమిటీ సభ్యులుగా ఉండే వారిని తదుపరి పత్రిక ప్రకటనలో తెలియజేయటం జరుగుతుందని వివరించారు.

మైలవరం సీఐగా మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం : మైలవరం సీఐగా డీకేఎస్ మోహన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మైలవరం సీఐగా ఉన్న ఎల్. రమేష్ ను వీఆర్ (సీఎస్బీ) కు పంపారు. దీంతో ఆయన స్థానంలో వీఆర్ లో ఉన్న మోహన్ రెడ్డిని సీఐగా నియమించారు.

ఎస్సైలు బదిలీలు

విస్సనపేట ఎస్సైగా ఉన్న పీ.కిషోర్‌ను సీసీఎస్‌కు, భవానీపురం స్టేషన్‌లో ఎస్సైగా జీవీవీ.సత్యనారాయణను విస్సనపేటకు బదిలీ చేశారు. మైలవరం ఎస్సైగా ఉన్న రాంబాబును గంపలగూడెం, గంపలగూడెం ఎస్సైగా ఉన్న వీ.సతీష్‌ను తిరువూరుకు బదిలీ చేశారు. తిరువూరు ఎస్సైగా ఉన్న సిహెచ్.కె.దుర్గప్రసాద్‌ను వీఆర్‌కు పంపుతూ ఉత్వర్వులు జారీచేశారు.

ప్రలోభాలను నమ్మవద్దు

విశాలాంధ్ర-తిరువూరు: యుక్త వయసులో ఉన్న బాలికలను పలు రకాల ప్రలోభాలకు గురిచేసి మోసం చేసే వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రయ్య సూచించారు. తిరువూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికలు ఉన్నత పాఠశాలలో విద్యార్థిలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ అనే అంశంపై ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సహకారంతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంటర్ నెట్, కనెక్టివిటీ తో బాలికలు మొబైల్ ఫోన్లో వచ్చే సందేశాలకు మోసపోతున్నారని, అపరిచితులు మోసపూరిత వ్యక్తులు చెప్పే మాయమాటలతో అక్రమ రవాణాకు ఎక్కువగా గురవుతున్నారని చంద్రయ్య వివరించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, సినిమాలు, టీవీల్లో అవకాశం కల్పిస్తామని, ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామని, మోసపూరిత మాటలు చెప్పే వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఆశలు కల్పిస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఐసిడిఎస్ తిరువూరు ప్రాజెక్ట్ అధికారిణి జీ సత్యవతి, ఏసీడీపీవో జీ ఝాన్సీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): తాడికొండ ఎంఎల్ఏ ఉండవల్లి శ్రీదేవి,వారి కుమార్తెలపై అసభ్యకర పోస్టులు పెట్టిన అగ్రకుల గూండాలను వెంటనే అరెస్టు చేసి అట్రాసిటీ చట్టం క్రింద కేసు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చించారు. బుధవారం ధర్నాచౌక్‌లో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార వై.సి.పి పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిందన్న అనుమానంతో పార్టీ నుండి అదిష్టానం సస్పెండ్ చేశారు. అంతటితో ఆగకుండా కొందరు అగ్రకుల గూండాలు అమెను కులం పేరుతో దూషించటమే కాకుండా నీచాతి నీచంగా సభ్యసమాజం తలదించుకునేలా బండ బూతులు తిడుతూ సామాజిక మాద్యమాలలో పోస్టులు పెట్టి అవమానిస్తుంటే దిశ చట్టం ఏమైనట్టు అని ప్రశ్నించారు. మహిళా కమీషన్,ఎస్సీ కమీషన్ ఛైర్మన్లు ఏం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మందా నాగమల్లేశ్వర రావు,వెజండ్ల సుబ్బారావు,కొదమల బెంజిమెన్,చిన్నబాబు,పాలవాయి దాసు,కామగండ్ల ఓబయ్య,గొల్లపల్లి గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లపై ఐక్యంగా పోరాడుదాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనేపూడి శంకర్ పిలుపు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని, జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం డిపో సెంటర్‌లో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి జూనేబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎన్‌టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం

లక్షలాది కోట్ల రూపాయిల ప్రజల సొమ్ముతో కట్టించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వడంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్లను కేటాయించక పోతే లబ్ధిదారులతో కలిసి బలవంతంగా గృహ ప్రవేశాలు చేయిస్తాం. దీనికి అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలి.

-దోనేపూడి శంకర్, సీపీఐ

ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని సీపీఎం తరపున ఎన్నో పోరాటాలు చేశాం. అయినా జగన్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు అయినా లేదు. అన్ని పార్టీలను కలుపుకుని పోరాటాలు చేయాలి. జగనన్న ఇళ్లకు కూడా రూ.5 లక్షలు ఇవ్వాల్సిందే.

- కే లింగరావు, సీపీఎం

ఆలోచనా విధానాలు మార్చుకోవాలి

సమష్టి పోరాటాలు చేద్దాం. నాయకుల ఆలోచనా విధానాలు మార్చుకోవాలి. జగన్ ఇళ్లకు రూ.5 లక్షలు, టిడ్కో ఇళ్లకు అన్ని సదుపాయలు కల్పించి లబ్ధిదారులకు కేటాయించే వరకూ పోరాడుతూనే ఉందాం.

-జూనేబోయిన శ్రీనివాసరావు, న్యాయవాది, సీపీఐ

ప్రస్తుతం ఇచ్చేది చాలదు

జగనన్న ఇళ్లకు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోక ప్రజలు అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.5 లక్షలు ఇవ్వాలి. టిడ్కో ఇళ్లను కూడా వెంటనే కేటాయించాలి.

-అంబోజి శివాజీ, సీపీఐ

వామపక్షాలకు అండగా ఉంటాం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న వామ పక్ష పార్టీలకు అండగా ఉంటాం. వారు తమ పోరాటాలు ఇలానే కొనసాగించాలి.

-దాచేపల్లి వీర భద్రం, కాంగ్రెస్

హామీ నెరవేర్చాలి

టిడ్కో ఇళ్లపై జగన్ ప్రభత్వ విధానాలు మార్చుకోవాలి. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి. ఐక్యంగా ఉంటూ పోరాటాలు చేయాల్సిందే.

-కె. ప్రభుదాస్, బీఎస్పీ

ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి

ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులను చైతన్యం చేసి పోరాటాల్లో పాల్గొనేలా చేయాలి. టిడ్కో ఇళ్లు ఇచ్చేంతవరకూ వదిలేది లేదు. ఈ పోరాటంలో కార్మిక సంఘాలు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకుంటాం.

-పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ

ప్రభుత్వంపై వ్యతిరేకత

జగన్ ప్రభుత్వం పై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉంది. లబ్ధిదారులను చైతన్యపరుస్తూ ముందుకు సాగుదాం. టిడ్కో ఇళ్లను దక్కించుకునేందుకు అందరూ కృషి చేయాలి

-లంకా గోవింద రాజులు, ఏఐవైఎఫ్

జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారు

టిడ్కో ఇళ్లపై వామ పక్షాలు పోరాటం చేసినప్పుడల్లా జగన్ ప్రజల దృష్టి వేరే వైపు మళ్లేలా మైండ్ గేమ్ ఆడుతున్నాడు. ఉద్యమం ఉధృతం చేద్దాం.

-భాను, ఏఐఎస్ఎఫ్

లబ్ధిదారులూ పాల్గొనాలి

టిడ్కో ఇళ్లపై ఈ నెల 14 నుంచి 30 వరకు వామ పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి.

-కొడాలి ఆనంద రావు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు

ఎం రమేష్ బాబు, బీ నాగులు, ఎం శ్రీనివాసరావు, కే సత్యనారాయణ, ఖాజా, పవన్ కార్తీక్ పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు.

ప్రచార భేరీలో విరివిగా పాల్గొనండి: దోనేపూడి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ఈనెల 14 నుంచి 30 వరకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మోదీ హటావో- దేశ్ బచావో పేరుతో ప్రచార భేరీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ తెలిపారు. బుధవారం జగ్గయ్యపేటలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన జగ్గయ్యపేట వచ్చారు. స్థానిక సీపీఐ నాయకులతో కలిసి ఆయన ప్రచార భేరీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కేంద్రంలో బీజేఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. దేశసంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని మండిపడ్డారు. ప్రజల్లో కులతత్వాన్ని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యం చేసేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు 14 నుంచి 30 వరకు ప్రచార భేరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15న జగ్గయ్యపేటలో నిర్వహించే ప్రచార భేరీలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొంటారని, ప్రజలుపెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మా శెట్టి రమేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు లంకా గోవిందరాజులు, భాను, సీపీఐ సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు కాకన బోయిన లింగారావు పాల్గొన్నారు.

27న సహకారభూమి కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

విశాలాంధ్ర-విజయవాడ: సహకారభూమి జర్నల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నెం. జీ3211 విజయవాడ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరుగుతాయని ఎన్నికల అధికారి బి సాంబిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. విజయవాడ శ్యామ్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ కాలనీలోని డాక్టర్ కోనేరు మధుసూదనరావు వీధి, డోర్ నెం. 40-5/3-12లోని సహకారభూమి సొసైటీ కార్యాలయంలో ఏప్రిల్ 18వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని పేర్కొన్నారు. 19వ తేదీన ఉదయం 10గంటలకు నామినేషన్లను పరిశీలన, 20వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని తెలిపారు. 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 3గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని చెప్పారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే అదేరోజు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఆఫీస్ బేరర్ల ఎన్నిక నిర్వహిస్తారు. ఈ ఎన్నిక ఏకగ్రీవమైతే 22వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. పోటీ ఉంటే గనక 28వ తేదీన ఎన్నిక జరుగుతుంది. ఈ సహకార సంఘంలో "ఏ" తరగతికి చెందిన వెటరన్ కోఆపరేటర్స్ / సీనియర్ పాత్రికేయులతో కూడిన సభ్యుల నుండి 9మందిని, "బి" తరగతికి చెందిన వివిధ తరగతుల సహకార సంఘాల నుండి ఆరుగురిని మొత్తం 15మందిని ఐదు సంవత్సరాల పదవీకాలం కోసం పాలకవర్గంగా ఎన్నుకుంటారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యుల నుండి కార్యనిర్వాహకవర్గంగా చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి మరియు కోశాధికారిని ఎన్నుకుంటారు.

17న ఇఫ్తార్ విందులో సీఎం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): విజయవాడ విద్యాధరపురం లేబర్ కాలనీ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారని ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ.అంజాద్ బాషా కోరారు. విజయవాడలో ఈ నెల 17న ముఖ్యమంత్రి పాల్గొననున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లులో భాగంగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం విద్యాధరపురం స్టేడియం గ్రౌండ్‌ను, షాదీ ఖానా గ్రౌండ్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఎమ్మెల్సీ రుహుల్లా, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వం అండ: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: అణగారిన వర్గాలే కాదు అగ్రవర్ణ పేదలను సైతం ప్రభుత్వం అండగా ఉండి జిల్లాలో 19,482 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రూ.29.22 కోట్లు లబ్ధి చేకూరుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురంలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహాయాన్ని బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసే కార్యక్రమంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్‌ను అందజేశారు. రాష్ట్రంలో 4,39,068 మంది పేద మహిళా లబ్ధిదారులకు రూ.658. 60 కోట్లు ఆర్థిక సాయాన్ని అందించారని తెలిపారు. నగర మేయర్ ఆర్.భాగ్య లక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు ఆవుతు శైలజారెడ్డి, బెల్లం దుర్గ, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ కార్పొరేషన్ ఏఈ కే.రాజేంద్రబాబు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న వార్డు వలంటీర్ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ డివిజన్లలో 93 వలెంటీర్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణులైన, 18 నుంచి 35 ఏళ్ళలోపు వయస్సు కలిగి నగరానికి చెందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆశక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు అభ్యర్థుల విద్యార్హత, ఇతర ధృవపత్రాలు జత చేస 21లోపు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు అదనపు కమిషనర్ లేదా వార్డు సెక్రటేరియట్ ప్రత్యేక సెల్ ఫోన్ నెంబర్ 81859 33187లో సంప్రదించాలని తెలిపారు.

ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రాధాన్యతాక్రమంలో నరేగా పథకం ద్వారా పనులు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ అన్నారు. విస్సన్నపేటలో పథకం సిబ్బందితో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే విధంగా పనులు గుర్తించి, వాటిని నాణ్యతాప్రమాణాలతో పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో ఆమెతోపాటు నరేగా ఏపీవో అనూరాధ, సిబ్బంది ఉన్నారు.

తిరుపతమ్మ సత్రాల గదుల పరిశీలన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి. జీవిడియన్ లీలా కుమార్. ఆలయ చైర్మన్ ఇంజం. చెన్నకేశవరావు. లు అమ్మవారి దేవస్థానం సత్రంలోని గదులను పరిశీలించి తగిన మరమ్మత్తులు చేయుటకు ఆలయ అధికారులకు ఇంజనీరింగ్ విభాగం వారికి తగిన సూచనలు సలహాలుఇచ్చారు.

గండమాల కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సీనియర్ నాయకులు గుండమాల దుర్గారావు అకాల మరణానికి చింతిస్తూ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఇద్దరు చేతుల మీదుగా దుర్గారావు కుటుంబానికి 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బుద్ధ వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఆర్థిక సహాయం అందజేస్తూ కుంటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సాదరబోయిన ఏడుకొండలు, కొట్టేటి హనుమంతరావు, గుర్రం కొండ, నాగోతి రామారావు తదితులున్నారు.

జల సంరక్షణపై విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-తిరువూరు: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో జల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. నీటిని సమరీక్షించుకోవాల్సిన అవశ్యకతను నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ వినోద్ వివరించారు. నీటిని పొదుపుగా వాడడంతో పాటు రీసైకిలింగ్ ద్వారా వృధా నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చునని సూచించారు. గ్రంథాలయ అధికారిణి పద్మావతి, నెహ్రూ యువ కేంద్ర అధికారి రాము పాల్గొన్నారు.

గోవా జాతీయ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : గోవాలో జరగనున్న 37వ జాతీయ క్రీడలు కోసం 12 క్రీడా సంఘాలతో బుధవారం శాప్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. హర్షవర్ధన్ శాప్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి 35 పైగా పతకాలు సాధించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో ఎన్ని, కోచింగ్ క్యాంపులు, ఎక్కడెక్కడ నిర్వహించాలి, క్రీడాకారులకు ఏ విధమైన కోచింగ్, పోషకాహారం అందించాలి అనే అంశముల గురించి చర్చించారు. అలాగే కోచింగ్ క్యాంపుల నిర్వహణకయ్యే ఖర్చులను శాప్ మంజూరు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ పరిపాలనాధికారి జి. ధర్మారావు, గిరిజన క్రీడా అధికారి ఎస్.వి రమణ, క్రీడా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

వి20 ఫ్యాన్ ఫెస్ట్‌తో స్మార్ట్‌ఫోన్ గెలిచే అవకాశం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు సుప్రసిద్ధ టెలికామ్ బ్రాండ్ వి, ఇప్పుడు ఉత్సాహపూరితమైన అవకాశాలను తమ క్రికెట్ ప్రేమికులైన వినియోగదారులకు తీసుకువచ్చింది. ఆసక్తికరమైన పోటీలలో పాల్గొనడం ద్వారా రివార్డులు గెలిచే అవకాశం అందిస్తుంది. వి మరోమారు తమ కస్టమర్లను వి20 ఫ్యాన్‌ఫెస్ట్‌లో ఛాలెంజ్‌లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తుంది. ఈ పోటీలో పాల్గొనడం ద్వారా ప్రతి రోజూ ఓ స్మార్ట్‌ఫోన్ గెలిచే అవకాశం ఉంది. రెండు నెలల పాటు జరిగే ఈ పోటీలో విజేతలకు ప్రతిరోజూ స్మార్ట్‌ఫోన్ అందించడంతో పాటుగా బంపర్ బహుమతిగా టీ20 చాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు రెండు టిక్కెట్లను సైతం అందిస్తుంది. మే 28 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు వి ఫేస్‌బుక్, ఇన్‌స్టా, ట్విట్టర్ పేజీలపై లాగిన్ కావచ్చు.

పీఎస్‌సీఎంఆర్ కాలేజీకి నాక్ ఏ డబుల్ ప్లస్ గ్రేడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యుజీసీ అనుబంధ సంస్థ నాక్ నుంచి "ఏ డబుల్ ప్లస్" గ్రేడ్‌ను పొందామని ఆ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లికార్జునరావు, పీ లక్ష్మణస్వామి చెప్పారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాల పనితీరుపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన యునివర్శిటీ గ్రాంట్ కమిషన్ అనుబంధ సంస్థ నాక్ (నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) పరిశీలన చేసి గ్రేడింగ్‌లను ప్రకటిస్తుందన్నారు. దాని ప్రకారం ప్రభుత్వం నుంచి అనుమతులు, ఇతర అంశాల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. దానికి సంబంధించి గత మాసంలో నాక్ నియమించిన ముగ్గురు విద్యావేత్తలు బృందం తమ కళాశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను అందించిం దన్నారు. నాక్ సంస్థ ఈ నెల 11వ తేదీన తమ కళాశాల అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఏ డబుల్ ప్లస్' గ్రేడ్‌ను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో సుమారు 350 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా తమ కళాశాల 'ఏ డబుల్ ప్లస్" గ్రేడ్‌ను పొందిన ఏకైక కళాశాలగా పేర్కొన్నారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం తమ కళాశాల యజమాన్యం నిరంతరం పాటుపడుతుందన్నారు. వారికి చేయాల్సిన వ్యయం విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారని వివరించారు. సమావేశంలో కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: వేసవిలో నీటి ఎత్తడిని ఎదుర్కొనేందుకు నగరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో బుధవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 12.41లక్షల జనాబా కలిగిన నగర ప్రజలకు కార్పొరేషన్ రోజువారీ 187ఎంఎల్డీ రక్షిత నిటి సరఫరా చేస్తోందన్నారు. నగరంలో కొండ ప్రాంతాల్లో విస్తరించిన నివాలకు బూస్టర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. రోజుకు రెండుసార్లు తాగునీరు సరఫరా చేస్తున్నామని, సమ్మర్‌లో భూగర్భ జలాలు క్షీణించటం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యను అధిగమించేందుకు అదనపు పవర్‌బోర్లు, చేతి పంపులు వేయటంతో పాటు టెయిలెండ్ ప్రాయింట్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తాగునీటి రవాణా, కొత్త చేతి పంపులు, కొత్త పవర్ బోర్‌వెల్స్, పంపుసెట్లు వేయటం, పంపు సెట్లుకు మరమ్మతులు, నీటి సరఫరా పైప్‌లైన్ కోసం స్లూయాజ్ వాల్‌లు, సీఐడీ జాయింట్లు, లీక్ ప్రూఫ్ మెటీరియల్ నిర్వాహన సామాగ్రిని కొనుగోలు చేయటం జరిగిందని తెలిపారు. పని, చేతి బోర్లు, పవర్ బోర్లు నిర్వాహణ, సామాగ్రి, ఎలక్ట్రికల్ స్పేర్ పార్టులు, హెడ్ వాటర్ వర్క్స్ మెయింటినెన్స్ మెటీరియల్ తదితర పనులు చేపట్టేందుకు సమ్మర్ కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారుఈ సమావేశంలో నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి పాల్గొన్నారు.

సహకారభూమి జర్నల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
నెం. జి3211 విజయవాడ

డోర్ నం. 40-5/3-12. డా. కోనేరు మధుసూదనరావు వీధి, శ్యామ్ నగర్, విజయవాడ - 520 010, ఎన్టీఆర్ జిల్లా.

ఎన్నికల నోటీసు

సంఘ పాలకవర్గ సభ్యుల పదవికి ఎన్నికల నోటీసు ఎన్నికల అధికారి శ్రీ బి. సాంబిరెడ్డి గారు ఇచ్చియున్నారు. ఎన్నికల షెడ్యూలు ది. **18-04-2023**న నామినేషన్ల స్వీకరణ సంఘ ఆఫీసులో **ఉ.10.00** గంటల నుండి **3.00** గంటల వరకు. ది.**19-04-2023**న **ఉ.10** గంటలకు సంఘ ఆఫీసులో నామినేషన్ల పరిశీలన జరుగును. ది. **20-04-2023**న సా. 5గం. వరకు నామినేషన్ల ఉపసంహరణ సంఘ ఆఫీసులో. పోటీ ఉన్నచో ది.**27-04-2023**న **ఉ.8.00**గం. నుంచి **మ.2.00**గం. వరకు సంఘ ఆఫీసులో ఎన్నికలు జరిపించబడును. ఇతర వివరములకు సంఘ పర్సన్ ఇన్‌ఛార్జి గారిని సంప్రదించగలరు.

గమనిక : నామినేషను పత్రములు ఉచితముగా సంఘ ఆఫీసులో పొందవచ్చును. ఎన్నికలు, **కోవిడ్-19** నిబంధనలు పాటిస్తూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటిస్తూ నిర్వహించబడును.

తేదీ : 13-04-2023,
ప్రదేశం : విజయవాడ.

బి. సాంబిరెడ్డి , ఎన్నికల అధికారి

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

24న డాక్టర్ ప్రభాకర్‌కు ఆంధ్ర రత్న అవార్డ్

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఈనెల 24న హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహోత్సవం 2023 వేదికపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్‌కు ఓఎస్‌డీగా బాధ్యతలు నిర్వహిస్తున్న రచయిత, డాక్టర్ పీ ప్రభాకర్‌కు ప్రదానం చేయనున్నారు. పాఠకుల అభినందనలు, ఆదరణలు పొందిన ఈయన రచనలకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును పలు రంగాలలో ఆరుగురికి ఇస్తున్నారు. వారిలో సాహిత్య రంగం నుంచి ప్రభాకర్‌ను ఎంపిక చేయటంపై సాహితీవేత్తలు, ప్రముఖులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, గోళ్ళ నారాయణరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

మోర్ల కుటుంబానికి రక్షణనిధి పరామర్శ

విశాలాంధ్ర-ఎ కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమల పాడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మోర్ల సాంబశివ రావు తండ్రి మోర్ల సుబ్బారావు గత వారం క్రిందట గుండె పోటుతో మరణించారు తండ్రి నీ కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సాంబశివరావు ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణ నిధి పరామర్శించి కుటుంబ సభ్యులు కు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఎ కొండూరు చెందిన నాయకులు మాజీ జెడ్పిటిసి పాలేం ఆంజనేయులు జడ్పిటిసి భూక్యగనియా పిఎసిఎస్ అధ్యక్షుడు గుర్రాల వెంకటరావు సోలా నరసింహారావు చీమల పాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

23న కలిమిశ్రీకి గుర్రం జాషువా పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్(తెనాలి) 35 వ వార్షికోత్సవం వేడుకలలో ఈనెల 23వ తేదీ కార్టూనిస్టు,సాహితీవేత్త,నవ మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ కి మహాకవి జాషువా పురస్కారంగా సాహితీ తపస్వి బిరుదుతో ప్రదానం చేయనున్నారు. ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక,జ్యోతిచిత్ర పత్రికలలో ఉపసంపాదకుడిగా పనిచేసి,నవ మల్లెతీగ మాస పత్రిక వ్యవస్థాపక సంపాదకునిగా దశాబ్దాల పాటు సాహితీ కార్యక్రమాలు నిర్వహించే కలిమిశ్రీ సాహితీ సేవలను గుర్తిస్తూ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు.

సీపీఐ నేతల పరామర్శ

విశాలాంధ్ర-ఎ కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గొల్లమండల గ్రామ సీపీఐ శాఖ కార్యదర్శి చిల్లిముంత ఆశీర్వాదము ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి తీవ్ర గాయాలతో ఇంటివద్దే చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మంగళవారం గొల్లమండలలో ఉన్న ఆశీర్వాదాన్ని సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ పరామర్శించారు. ప్రమాదం జరిగిన విధానం గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు. ఎస్ కె. కరీముల్లా, సీహెచ్ కిరణ్ బాబు ఉన్నారు.

సీపీఐ సానుభూతిపరుడు ఆళ్ల మృతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ సానుభూతిపరుడు ఆళ్ల నాగలింగయ్య (53) బుధవారం మృతి చెందారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సీపీఐ సహాయ కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మం, మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావు, చూండూరు సుభారావు, పద్మాల వెంకటేశ్వరరావు. చల్లాల శివాజీ, కనకపుడి బాబురావు, జక్కులూరి వెంకటేశ్వర్లు, వేల్పుల కాంతయ్య, టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) రాజు, రమేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పదేళ్ల క్రిత సీపీఐ మద్దతులో ముచ్చింతాల సర్పంచ్‌గా గెలిచారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని కీసర గ్రామ ఇన్వెంట కెమికల్స్ జాతీయ రహదారి పై టీవీఎస్‌పై వెళ్తున్న వ్యక్తిని, కారు వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఆయనను శివాపురం గ్రామానికి చెందిన ఎం వెంకయ్య(55)గా గుర్తించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కంచికచర్ల పోలీసులు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: స్థానిక స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటి కంట్రోల్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ బుధవారం పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో జరుగుతున్న అంబేద్కర్ పార్కు నిర్మాణ పనులను పరిశీలించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్‌ని ఆదేశించారు. ఈ పర్యటనలో క్వాలిటీ కంట్రోల్, ఎపీఐఐసీ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలోని ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ష్లేసింగ్ యూనిట్, ఆఫీసు బిల్డింగ్, మాట్రేస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ ప్రదేశాలు, వే బ్రిడ్జి పని తీరును పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కలతో పాటు గ్రీనరీ పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ప్లాంట్ ఆవరణలోని డ్రైనేజిని పరిశీలించి డ్రెయినేజిలో చెత్త, మురికినీరు తక్షణం తొలిగించి శుభ్రం చేయాలనీ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో చెట్ల కొమ్మలను షేడింగ్ మిషన్ ద్వారా తొలిగించే విధానాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, ఈఈలు సత్యనారాయణరావు, ఏఎస్ఎన్.ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

18 నుంచి నగరంలో 'హై లైఫ్ బ్రైడ్స్'

విశాలాంధ్ర-విజయవాడ: వివాహ ఫ్యాషన్ అవసరాలను తీర్చే అతిపెద్ద ప్రదర్శన 'హై లైఫ్ బ్రైడ్స్'ను విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో ఈ నెల 18న ప్రారంభమవుతుందని ఎగ్జిబిషన్ సీఈఓ అబి పి.డొమినిక్ తెలిపారు. నోవాటెల్ హెూటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాహ ఫ్యాషన్‌లు, ఆభరణాలు, బ్రైడల్ ఫ్యాషన్ ఎసెన్షియల్స్, ఫ్యాషన్‌ల ప్రత్యేకమైన ప్రదర్శనను కలిగి ఉంటుంది. తాజా ఫ్యాషన్ డిజైనర్లు, ఫ్యాషన్ లేబుల్‌లు మరిన్ని వంటి జీవనశైలి ఉత్పత్తులు. "హైలైఫ్ బ్రైడ్స్" బ్రైడల్ సమిష్టి డిజైనర్లు, జ్యువెలర్స్, ఫ్యాషన్ లేబుల్స్, వెడ్డింగ్ ఎసెన్షియల్ ప్రొవైడర్స్, ఫ్యాషన్ లైఫ్ స్టైల్ డిజైనర్ల కోసం ప్రత్యేక అవెన్యూ మరియు మరిన్నింటిని కలిగి ఉంటుంది.